# అటల్ పెన్షన్ యోజన (APY) - చందాదారుల సమాచార బ్రోచర్

- భారత ప్రభుత్వంచే అందించబడే కనీస నెలవారీ ఫించను హామీ ఎంపికలను APY అందిస్తుంది. ఇవి 60 సంవత్సరాల వయసు తర్వాత నెలకు రూ. 1000, రూ. 2000, రూ. 3000, రూ. 4000 మరియు రూ. 5000 ను అందించేవిగా ఉన్నాయి.
- చందాదారులు భారత పౌరులై ఉండాలి. APY లో చేరుటకు చందాదారుల వయసు 18 - 40 ఏళ్ళ మధ్యలో ఉండాలి.
- ఒక బ్యాంకు శాఖ/పోస్టాఫీసు (అందుబాటులో ఉన్న ఆన్లైన్/ ఆఫ్‌లైన్ విధానాల ద్వారా) ద్వారా ఒక చందాదారు APY లో చేరవచ్చు.
- APY ఖాతాలో నామినేషన్ మరియు జీవిత భాగస్వామి వివరాలు అందించడం తప్పనిసరి.
- సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ద్వారా నెలవారీగా లేదా త్రైమాసికానికొకసారి లేదా అర్ధ సంవత్సరానికి ఒకసారి మీ చందా చెల్లింపులు చేయవచ్చు.

## APY క్రింద PRAN, లావాదేవీ స్టేట్‌మెంట్లు మరియు చందా మొత్తం

- లావాదేవీ స్టేట్‌మెంట్ మరియు PRAN కార్డ్‌ను ఎప్పుడైనా, ఎక్కడి నుండైనా చూడవచ్చు మరియు ఉచితంగా ప్రింట్ తీసుకోవచ్చు. దానికి మీరు *www.npscra.nsdl.co.in*>> హోమ్>>అటల్ పెన్షన్ యోజన>> APY e-PRAN/లావాదేవీ స్టేట్‌మెంట్ వీక్షణను సందర్శించాలి.
- చందాదారులు ఒక భౌతిక PRAN కార్డు కొరకు అభ్యర్థించవచ్చు. అందుకు వారు వెబ్‌సైట్‌లో- *https://enps.nsdl.com/eNPS/APYRePrintPRAN.html*>>అటల్ పెన్షన్ యోజన>>APY PRAN Card ముద్రించండి వద్ద ఆవశ్యక రుసుమును చెల్లించాలి.
- అటల్ పెన్షన్ యోజనలో నమోదైన తర్వాత, రిజిస్టర్డ్ చిరునామాకు, అనగా అటల్ పెన్షన్ యోజనలో నమోదైన తర్వాత చందాదారులు అందించిన చిరునామాకు సంవత్సరానికొకసారి లావాదేవీ స్టేట్‌మెంట్ యొక్క భౌతిక ప్రతి పంపించబడుతుంది.
- APY ఖాతా / చందా మొత్తానికి సంబంధించిన విచారణలన్నీ APY-SP శాఖ వద్ద లేదా CGMS ద్వారా జరగాలి.
- చందా స్థితికి సంబంధించిన సమాచారం CRA-NSDL నుండి క్రమ వ్యవధుల్లో మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబరుకు వచ్చే ఎస్సెమ్మెస్ అలర్ట్‌ల ద్వారా తెలియజేయబడుతుంది.

## APY క్రింద చందాదారుల వివరాలలో సవరణలు చేయుట

- చందాదారు తాను చేయాలనుకున్న మార్పులను APY చందాదారు సవరణల పత్రములో నింపి, దానిని చిరునామా, ఫోన్ నంబర్, మొదలగు వ్యక్తిగత వివరాలలో మార్పుల కొరకు కావలసిన పత్రాలతో సహా APY-SP శాఖకు పంపించాలి. పత్రాన్ని ఆన్లైన్లో ఇక్కడి నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు https://www.npscra.nsdl.co.in/nsdl-forms.php
- APY చందాదారు APY-SP శాఖకు ఒక లిఖిత పూర్వక వినతిని అందజేసిన తర్వాత త్రైమాసిక చెల్లింపు నుండి నెలవారీ చెల్లింపుకు లేదా అర్ధ సంవత్సర చెల్లింపు నుండి త్రైమాసిక చెల్లింపుకు మారడం వంటి మార్పులు చేసుకోవచ్చు.

## ఫించను మొత్తాన్ని పెంచుకోవడం / తగ్గించుకోవడం

- APY చందాదారులు ఆర్థిక సంవత్సరానికొకసారి వారి ఫించను మొత్తాన్ని పెంచుకోవచ్చు లేదా తగ్గించుకోవచ్చు.
- క్రొత్తగా ఎంచుకున్న హామీ ఫించను మొత్తానికి అనుగుణంగా అదనంగా చెల్లించాల్సిన / అందుకునే వ్యత్యాస మొత్తాన్ని తెలుసుకునే అవకాశాన్ని ఈ ఫీచర్ అందిస్తుంది.
- ఫించనును పెంచుకునే సందర్భంలో అదనపు మొత్తాన్ని జమచేయవలసి ఉంటుంది మరియు తగ్గించుకునే సందర్భంలో మిగులు చందా తిరిగి చందాదారులకు చెల్లించబడుతుంది.
- సంవత్సరానికొకసారి ఎప్పుడైనా ఈ మార్పు సదుపాయం అందుబాటులో ఉంటుంది, దీనికొరకు "APY చందాదారు వివరాల సవరణ పత్రము" https://www.npscra.nsdl.co.in/ >>హోమ్>>అటల్ పెన్షన్ యోజన>>పత్రాలు>>చందాదారు నిర్వహణ>> చందాదారు వివరాల సవరణ పత్రము వద్ద అందుబాటులో ఉంటుంది. దీనిని నింపి, APY-SP శాఖ వద్ద సమర్పించాలి. ఫించన్ మొత్తాన్ని అప్‌గ్రేడ్ చేయడం అంటే చందాదారు అందుకునే ఫించను మొత్తాన్ని పెంచుకోవడం మరియు డౌన్‌గ్రేడ్ చేయడం అంటే చందాదారు అందుకునే ఫించను మొత్తాన్ని తగ్గించడం.

## APY నుండి నిష్క్రమించడం

- **స్వచ్ఛంద నిష్క్రమణ (60 ఏళ్ళ వయసుకు ముందే నిష్క్రమించడం):** APY ఖాతాను మూసివేయడం కొరకు విధిగా నింపబడిన "ఖాతా మూసివేత పత్రము (స్వచ్ఛంద నిష్క్రమణ)" ను మరియు ఇతర సంబంధిత పత్రాలను సంబంధిత APY-SP శాఖకు సమర్పించాలి. ఈ పత్రం ఇక్కడ లభిస్తుంది: *Www.npscra.nsdl.co.in>>హోమ్>>అటల్*>>హోమ్>>అటల్ పెన్షన్ యోజన>>పత్రాలు>>విత్‌డ్రాల్ ఫారం>>స్వచ్ఛంద నిష్క్రమణ APY విత్‌డ్రాల్ ఫారం. ఇది APY-SP శాఖ వద్ద కూడా అందుబాటులో ఉంటుంది. APY ఖాతాను ముగించినప్పటికీ APY కి సంధానించబడి ఉన్న సేవింగ్స్ బ్యాంక్ ఖాతాను చందాదారు మూసివేయకూడదు ఎందుకంటే, ప్రీ-మెచ్యూర్ నిష్క్రమణపై చందాదారు అందుకునే మొత్తం APY కి సంధానించబడిన సేవింగ్స్ బ్యాంక్ ఖాతాకు బదిలీ అవుతుంది మరియు ఈ ఖాతాను మూసివేస్తే ఆ మొత్తాన్ని బదిలీ చేయడంలో సమస్యలు ఎదురవుతాయి.
- **మరణ కారణంగా నిష్క్రమించడం:** దావాదారు విధిగా నింపబడిన "APY ముగింపు పత్రము(మరణం)" ను మరణ ధృవీకరణ పత్రము యొక్క ఒక ప్రతితో సహా సంబంధిత APY-SP శాఖకు సమర్పించాలి. ఈ పత్రం ఇక్కడ లభిస్తుంది: *Www.npscra.nsdl.co.in>>హోమ్>>అటల్*>>హోమ్>>అటల్ పెన్షన్ యోజన>>పత్రాలు>>విత్‌డ్రాల్ ఫారం>>APY మరణ పత్రము. ఇది APY-SP శాఖ వద్ద కూడా అందుబాటులో ఉంటుంది.
- 60 ఏళ్ళకు ముందే APY ఖాతా చందాదారు మరణించిన పక్షంలో, చందాదారుని APY ఖాతాలో చందా చెల్లింపును కొనసాగించే వెసులుబాటు చందాదారును జీవిత భాగస్వామికి ఉంటుంది, ఇది అసలు చందాదారుకు 60 ఏళ్ళు వచ్చే వరకు మిగిలిన వ్యవధికి జీవిత భాగస్వామి పేరుపై నిర్వహించబడుతుంది. ఒకవేళ జీవిత భాగస్వామి ఈ ఖాతాను కొనసాగించడానికి ఇష్టపడకపోతే, అతడికి/ ఆమెకు అప్పటి వరకు APY చందాదారు చెల్లించగా సమకూడిన సొమ్ము మొత్తం, దానిపై ఆర్జించబడిన నికర అసలు వడ్డీతో సహా తిరిగి చెల్లించబడుతుంది( నిర్వహణ ఛార్జీలను మినహాయించి).
- 60 ఏళ్ళు దాటిన తర్వాత APY ఖాతా చందాదారు మరణించిన పక్షంలో, చందాదారుని జీవిత భాగస్వామికి నెలవారీ హామీ ఫించను చెల్లించబడుతుంది మరియు ఒకవేళ వెంటనే జీవిత భాగస్వామి కూడా మరణించినా లేక అందుబాటులో లేకపోయినా, చందాదారుడు తీసుకున్న ఫించను ప్లాన్ ప్రకారం సమకూడిన ఫించను సంపద / కార్పస్ మొత్తం చందాదారు యొక్క నామినీకి చెల్లించబడుతుంది. ఈ సందర్భంలో నామినీగా జీవిత భాగస్వామి కాక మరెవరైనా ఉండి ఉండాలి.

## APY మొబైల్ అప్లికేషన్

- APY యూజర్లకు APY మొబైల్ అప్లికేషన్ ఉచితంగా లభిస్తుంది, ఇందులో ఇటీవలి 5 చందా చెల్లింపులను చూడవచ్చు మరియు లావాదేవీ స్టేట్‌మెంట్ మరియు e-PRAN లు కూడా ఏ ఛార్జీలు చెల్లించనవసరం లేకుండా ఎక్కడి నుండైనా ఎప్పుడైనా డౌన్లోడ్ చేసుకోవచ్చు. సెర్చ్ ఆప్షన్లో 'APY and NPS Lite' అని టైప్ చేసి ఆండ్రాయిడ్ యూజర్లు APY మొబైల్ అప్లికేషన్ పత్రాన్ని Google play store నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.

## APY క్రింద సమస్యలను లేవనెత్తుట:

- ఈ క్రింది వెబ్‌సైటును సందర్శించి చందాదారులు తమ సమస్యలను ఎటువంటి ఖర్చు లేకుండా ఎప్పుడైనా లేవనెత్తవచ్చు: *www.npscra.nsdl.co.in* >>హోమ్ >> సెలెక్ట్: NPS-లైట్ లేదా CGMS ద్వారా
- సమస్యలు లేవనెత్తే చందాదారులకు వారు లేవనెత్తిన సమస్య కొరకు ఒక టోకెన్ సంఖ్య కేటాయించబడుతుంది. "సమస్య స్థితి / ఇప్పటికే నమోదు చేసిన విచారణను తెలుసుకోండి" క్రింద చందాదారులు తమ సమస్య యొక్క స్థితిని తెలుసుకోవచ్చు.

## APY సోషల్ మీడియా పేజీ లింకులు

**APY, PFRDA పేజీ ఇక్కడ అందుబాటులో ఉంది**

- **FACEBOOK** https://www.facebook.com/OfficialAPY/
- **APY KI PATHSHALA యొక్క యూట్యూబ్ లింక్ -** https://www.youtube.com/channel/UC5SuHg-O6ipH1J_HTfU17ug

**PFRDA పేజీ ఇక్కడ అందుబాటులో ఉంది**

- **LINKEDIN** https://www.linkedin.com/in/pfrda-pension-fund-regulator-of- india-051614168/?originalSubdomain=in
- **YOUTUBE** https://www.youtube.com/channel/UCLMx1eZWY- LDeyIWCwYu15Q
- **TWITTER** https://twitter.com/pfrdaofficial?lang=en

**మరిన్ని వివరాలకు: దయచేసి కాల్ చేయండి:**

అటల్ పెన్షన్ యోజన హెల్ప్ డెస్క్ (టోల్ ఫ్రీ): 1800 110 069

**దయచేసి సందర్శించండి:**

**PFRDA వెబ్‌సైట్:** *https://www.pfrda.org.in/*>>NPS>>అటల్ పెన్షన్ యోజన>>APY పథకం వివరాలు, *https://www.pfrda.org.in/*>>NPS>>అటల్ పెన్షన్ యోజన>>తరచూ అడిగే ప్రశ్నలు

**NSDL వెబ్‌సైట్:** *Www.npscra.nsdl.co.in>>హోమ్>>అటల్*>>హోమ్>>అటల్ పెన్షన్ యోజన>>పరిచయం>>APY పథకం వివరాలు, *www.npscra.nsdl.co.in*>>హోమ్>>అటల్ పెన్షన్ యోజన>>తరచూ అడిగే